రైత దేశానికి భరోసా
వ్యవసాయమే ప్రగత్రికి దానిపీ

రైతు బలం... దేశం బలం


తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక

• సంపుటి : 01
• సంచిక : 01
• తేది : 07-10-2026
బుధవారం
• పేజీలు : 08

ఆదిత్య

వ్యవసాయ పత్రిక

(టీ మీడియా అనుబంధం)



వ్యవసాయ సాంకేతికత | పంటల సమాచారం | వాతావరణ సూచనలు | ప్రభుత్వ పథకాలు | పశుసంవర్ధకం | మార్కెట్ ధరలు

రొయ్యల రైతులకు తప్పని కష్టాలు



- ధరలపై ఎటువంటి నియంత్రణ లేదు
- వ్యాపారులు, మధ్యవర్తుల ఏకం రైతులు నష్టాల్లో
- సీజన్‌లో అధిక ధరల హామీ.. పంట సమయంలో భారీ తగ్గింపులు
- అధికారులు జోక్యం చేసుకోవాలని రైతుల విజ్ఞప్తి

రొయ్యల ధరలపై ఎటువంటి నియంత్రణ లేదు. శ్రీకాకుళం జిల్లాలో వ్యాపారులు, మధ్యవర్తులు ఏకమై పరిస్థితిని తమకు అనుకూలంగా మలుచుకుని రైతులను నష్టాలపాలు చేస్తున్నారు. దిగుబడి ఎక్కువగా ఉన్నప్పుడు ధరలను భారీగా తగ్గిస్తున్నారు. సరఫరా తక్కువగా ఉన్నప్పుడు పెంచుతున్నారు. ధరలను ఎప్పుడు తగ్గించాలో లేదా పెంచాలో వారే నిర్ణయస్తారు. వారిని నియంత్రించే యంత్రాంగం లేకపోవడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు.

శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం నుంచి రణస్థలం వరకు విస్తరించి ఉన్న తీరప్రాంతంలో వేలాది ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. ఈ ఏడాది జూన్, జూలై నాటికి 80 శాతం చెరువుల్లోని రొయ్యలు మంచి పరిమాణానికి (కౌంటుకు) చేరుకున్నాయి. '100-కౌంట్' రొయ్యలకు (కిలోకు 100 రొయ్యలు ఉండేవి) రూ.270 వరకు ధర లభించింది. ఈ సమయంలో వ్యాధుల ప్రభావం ఉన్నప్పుటికి, ధరలు అనుకూలంగా ఉండటంతో రైతులు నష్టాలను నివారించవచ్చని ఆశించారు. అయితే అకస్మాత్తుగా ధరలు రూ.240కి పడిపోయాయి. '50-కౌంట్' రొయ్యల ధరల్లో కిలోకు రూ.25 మేర భారీ తగ్గింపు జరగడం పల్ల రైతులకు గణనీయమైన ఆర్థిక నష్టం వాటిల్లింది.

వైఖరి మారుస్తున్నారు..

పెరుగుతున్న నష్టాల కారణంగా చాలా మంది రైతులు సాగుకి విరామం ఇవ్వాలని ఆలోచస్తున్నారు. ఈ తరుణంలో వ్యాపారులు ధరలను తాత్కాలికంగా పెంచి వారిని తిరిగి ఆకర్షిస్తుంటారు. సాగు సీజన్ ప్రారంభంలో వారు అధిక ధరలను ఉదాహరణకు 100-కౌంట్ రొయ్యలకు కిలోకు రూ.280, 60-కౌంట్‌కు రూ.95, 50-కౌంట్‌కు రూ.80 వాగ్దానం చేస్తారు. అంతేకాకుండా సరుకు అప్పగించేటప్పుడు అదనంగా కిలోకు రూ.10 ఇస్తామని కూడా భరోసా ఇస్తారు. అయితే పంట చేతికి వచ్చే సమయానికి ఈ ధరలు మారిపోతుండటంతో అక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని అధికారులు గమనించాలని వారు కోరుతున్నారు.

రొయ్యల ధరలను అదుపు చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ టీ. సుమలత తెలిపారు.

నిమ్మ తోటలో అంతర పంటలుగా వీటిని వేస్తాడు.. అదిరే ఆదాయం..



- నిమ్మతో పాటు మిరప, పసుపుతో అధిక ఆదాయం
- సేంద్రియ పద్ధతులతో విజయ గాధ
- విదేశాల నుంచి కూడా డిమాండ్
- రైతు శ్రీహరి రెడ్డి వినూత్న ప్రయోగం

రైతులు తరచుగా నష్టాలు చవిచూస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవడానికి వినూత్న పద్ధతులు అవలంబించడం అనివార్యం. ఏలూరు జిల్లా, చింతలపూడి మండలం, ప్రగడిరం గ్రామానికి చెందిన శ్రీహరి రెడ్డి తన బిదరు ఎకరాల పొలంలో నిమ్మను ప్రధాన పంటగా సాగు చేస్తూ, అంతర పంటలుగా మిరప, పసుపును పండించి అధిక ఆదాయం పొందుతున్నారు. నిమ్మ మొక్కలు దిగుబడినిచ్చే వరకు భాలీ సమయాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి జది లీలైంది. శ్రీహరి రెడ్డి సేంద్రియ విధానాలతో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా, నవధాన్యాల పద్ధతులు, బయోకల్చర్ స్ప్రేలు, డ్రిప్ పద్ధతలో పాగు చేస్తున్నారు. మిరపకు నల్ల తామర పురుగు రాకుండా సేంద్రీయ మిశ్రమాలను ఉపయోగిస్తున్నారు. మిరప 6-7 నలల పాటు దిగుబడినిస్తుంది. పసుపును బోదుహా మోడలీలో పండించి, పిల్లి పెకర కూడా చల్లుతున్నారు. సేంద్రీయ ఉత్పత్తులకు స్థానికు వినియోగదారులతో పాటు విదేశాల నుంచి కూడా డిమాండ్ ఉందని తెలిపారు. కూలిల కొరత పంటి సవాళ్లను ఎదుర్కొంటూ సేంద్రీయ వ్యవసాయంలో ముందుకెళుతున్నారు.

సమగ్ర సేంద్రియ, అంతర పంటల విధానం అధిక ఆదాయం, పర్యావరణానికి మేలు

రికార్డు సాగు ఉన్నా బియ్యం రేట్లు పెంపు



- తెలంగాణలో సన్న బియ్యం ధరలు భారీగా పెరుగుతున్నాయి
- పొరుగు రాష్ట్రాలకు ధాన్యం తరలింపు ప్రధాన కారణం
- ప్రభుత్వ కొనుగోళ్లు, నిల్వలతో మార్కెట్లో కొరత
- కోత్త పంట రాగానే ధరలు తగ్గే అవకాశం

తెలంగాణలో సన్న బియ్యం ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగిపోవడంతో సామాన్యుల బడ్జెట్‌పై తీవ్ర భారం పడుతోంది. కొద్ది నెలల క్రితం కిలోకు రూ.45-50 ఉన్న బియ్యం, ఇప్పుడు రూ.75-85 వరకు చేరింది. రాష్ట్రంలో సన్న వరి సాగు విస్తీర్ణం భారీగా పెరిగినప్పటికి, బియ్యం ధరలు తగ్గకపోవడం ఆశ్చర్యకరం. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి అధిక డిమాండ్ కారణంగా నాణ్యమైన ధాన్యం బయటకు వెళ్లిపోతోంది. ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించడం వల్ల కూడా ప్రైవేట్ మార్కెట్లలో కొరత పర్యవంది. రవాణా, మిల్లింగ్, జీఎస్టీ, ప్యాక్రింగ్ ఖర్చులు పెరగడం, హోల్‌సేల్ స్థాయి వ్యాపారులు అధిక నిల్వలు ఉంచడం వల్ల ధరలు మరింత పెరుగుతున్నాయి. కొత్త పంట మార్కెట్లలోకి వచ్చే అక్టోబర్ నాటికి పరిస్థితి మెరుగుపడవచ్చని అధికారులు చెబుతున్నారు. కొత్త పంట మార్కెట్లలోకి వచ్చేనాటికి ధరలు తగ్గే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.